తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శుక్రవారం 14 - 08 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 3



# స్నేహితురాలికి ఆర్థిక సాయం అందజేత

**ప్రజావారధి/మోత్కూరు**

భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న స్నేహితురాలికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎస్ఎస్‌సీ బ్యాచ్ స్నేహితురాలు బొడ్డుపల్లి రజిత భర్త సంతోష్ కుమార్ ఇటీవల మృతి చెందగా రజిత స్నేహితులు మోత్కూర్ హైస్కూల్ 2002-03 ఎస్ఎస్‌సీ బ్యాచ్ స్నేహితులు తలా కొంత వేసుకుని రూ.లక్ష సేకరించారు. గురువారం స్నేహితులు రజిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ముశం ఉపేంద్ర, చింతల హేమలత, బత్తిని విజయ, బొడ్డుపల్లి గీత, జినుకల సంగీత, ఎండి.కమురున్నిసా, బద్దం మహేశ్వరి, ఎరసానిపల్లి జయలక్ష్మి, అవిశెట్టి యాదగిరి, కూరెళ్ల కృష్ణ, తేరాల కృష్ణ, ఓర్సు గోపాల్, బోయిని వెంకటేష్, బుశిపాక బందయ్య, గనగాని మహేష్, పానగంటి సంతోష్, కట్టెకోల యుగంధర్, కూసంపల్లి శ్రీను, చింత నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

❖ **రూ.లక్ష ఆర్థిక సాయం అందజేసిన మోత్కూరు హైస్కూల్ 2002-03 బ్యాచ్ ఎస్ఎస్‌సీ స్నేహితులు**

## మోత్కూరు మండల

# ఎలక్ట్రీషన్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక





ప్రజావారధి/మోత్కూరు

ఎలక్ట్రీషియన్ యూనియన్ మోత్కూర్ మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్ట్రిషన్ కమిటీ సభ్యులు సమావేశమై పలు తీర్మానాలు చేసుకొని నూతన కమిటీ ఎన్నుకున్నట్టు విలేకరులకు తెలిపారు. అధ్యక్షునిగా కొణతం మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పుట్టపాక నర్సింహ, ఉపాధ్యక్షునిగా చాముకూరి వెంకటేష్, కోశాధికారిగా ఏశబోయిన అశోక్, గౌరవాధ్యక్షులుగా యంపల్ల ప్రభాకర్ రెడ్డి, తొట్ల యాదగిరి, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్.స్వామి, బోయిని వెంకన్న, అన్నెపు గోపి, ఎ.శేఖర్ ఎన్నికయ్యారు.

# భక్తి శ్రద్ధలతో ముత్యాలమ్మ బోనాలు



ప్రజావారధి/శాలిగౌరారం

శాలిగౌరారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో గురువారం ముత్యాలమ్మకు బోనాలను ఘనంగా నిర్వహించారు. డప్పుల మోత, భజాబజంత్రీలతో, డీజే సౌండ్ సిస్టమ్‌తో పిల్లలు, యువకులు డ్యాన్స్‌లు చేసుకుంటూ వెళ్లారు. మహిళలు బోనాలు ఎత్తుకొని భక్తి శ్రద్దలతో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకొన్నారు. నైవేద్యం సమర్పించి చల్లంగ చూడు తల్లీ అంటూ వేడుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు.


### కోతుల దాడిలో గాయపడిన చిన్నారికి

# మున్సిపల్ వైస్ చైర్మన్ పరామర్శ



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో ఇటీవల కోతుల దాడిలో గాయపడిన చిన్నారి యశ్వంత్‌ను గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న పరామర్శించారు. వైద్య సాయం కోసం కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో కోతుల బెడద తీవ్రంగా ఉందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పడంతో త్వరలోనే కోతులను పట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండా శోభ సోంమల్లు, కారుపోతుల వెంకన్న గౌడ్, మున్సిపల్ కమిషనర్ జి.నర్సయ్య, మాజీ సర్పంచ్ లింగం యాదవ్, నాయకులు దండెబోయిన వెంకన్న, సుదగాని యాదగిరి, సుదగాని రాములు తదితరులు పాల్గొన్నారు.



# శీదారం తొలగించండి సారూ..

ప్రజావారధి/మోత్కూరు



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అన్నెపు వాడలో బజార్ల వెంట, ఇళ్ల మధ్య, ఖాళీ స్థలాల్లో శీదారం పెరిగి తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తొలగించాలని ఆ కాలనీ ప్రజలు కోరుతున్నారు. సీపీఎం జిల్లా నాయకులు బొల్లు యాదగిరి ఇల్లు ఏరియాతో పాటు పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, కంప చెట్లు పెరిగి విష పురుగులకు ఆవాసాలుగా మారి పాములు, తేళ్లు ఇళ్లలోకి వస్తున్నాయని కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. పాములు, తేళ్ల భయంతో చిన్నారులు వీధుల వెంట తిరగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అన్నెపువాడ 10, 11, 12 వార్డుల పరిధిలోకి వస్తుండటంతో సమస్యను ఎవరికి చెప్పాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే శీదారం తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.